క్లుప్తంగా

పెద్దారెడ్డితోనే తాడిపత్రి అభివృద్ధి



24వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి

తాడిపత్రి: ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితోనే తాడిపత్రి అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన 24వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎంపీగా మాలగుండ్ల శంకర నారాయణ, తాడిపత్రి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగనన్న చొరవ, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆకాంక్షతోనే తాడిపత్రి అభివృద్ధి సాధ్యమైందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు.

ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి



మహిళలను ఓటు అడుగుతున్న కేతిరెడ్డి రమాదేవి

తాడిపత్రిరూరల్: పట్టణంలోని పాతకోటలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి రమాదేవి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్‌ఆర్‌సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంటింటికి వెళ్లి తాడిపత్రిలో జరిగిన అభివృద్ధి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ నాయకుల బూటకపు మాటలను నమ్మి ఓట్లు వేసి మోసపోవద్దని ప్రజలను కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆదరించండి



విరుపాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

పెద్దవడుగూరు : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, సాయి ప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని విరుపాపురం, ఆవులాంపల్లె, వెంకటాంపల్లెలో మంగళవారం సాయంత్రం వారు ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగన్ మరోసారి సీఎం కావాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీగా శంకర నారాయణను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమనీయం.. కల్యాణం



రాములోరి కల్యాణాన్ని జరిపిస్తున్న వేదపండితులు

గుంతకల్లుటౌన్: స్థానిక కోదండరామస్వామి ఆలయంలో సీతారామ కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ రాములోరి కల్యాణం కనుల పండువగా సాగింది. ఆలయ కమిటీ చైర్మన్ వై.శరణ బసిరెడ్డి, ఈఓ మఠం మల్లికార్జున, ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



6 వార్డులో ప్రచారం చేస్తున్న ఫయాజ్ బాషా

తాడిపత్రి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, మరోమారు జగనన్నను సీఎం చేసుకుందామని మైనార్టీ నాయకులు హీరాపురం ఫయాజ్ బాషా కోరారు. మంగళవారం ఆయన 6వ వార్డులో వందలాది మంది ముస్లిం నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. టీడీపీ ఓటు వేస్తే ప్రజలు నట్టేట మునగడం ఖాయమన్నారు. ముస్లింలు ఎంపీగా తలారి రంగయ్య, ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముస్లింలందరూ హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాబర్ట్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ షాషావలి, వైస్ చైర్మన్ చిచ్చా మా బాష, వైఎస్సార్‌సీపీ నాయకులు వలి, రియాజ్, షఫి, జునైద్, అస్లాం, షామీర్, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, తదితర ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగన్ అజెండా

- టీడీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోకండి
- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ



కూరగాయల అంగడి వద్ద ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

గార్లదిన్నె: రాష్ట్రంలో పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అజెండా అని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనే యులు అన్నారు.మంగళవారం గార్లదిన్నె, జంబులదిన్నె, జంబులదిన్నె కొట్టాల, తలగా చిపల్లిలో మన ఊరు మన వీరా కార్యక్రమంలో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మతో కలసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలనకు ప్రజలు మద్దతివ్వాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేసి ప్రజా మన్ననలు పొందిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ప్రజల్లో జగనన్నకు ఆదరణ పెరుగుతున్న తరుణంలో దుష్టచతుష్టం ఓర్వలేక పోతోందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగుతుంటే చంద్రబాబునాయుడు జనసేన, బీజేపీతో జట్టు కట్టారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో ఏపీ మరో శ్రీలంక అవుతుందని, రాష్ట్రం అప్పులు పాలు అవుతుందని దుష్ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల్లో గెలిస్తే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కంటే సంక్షేమ పథకాలు ఎక్కువగా ఇస్తానని హామీలివ్వడం ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు సాధ్యం కాని హామీలివ్వడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. టీటీడీ బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్, దేవదాయ శాఖ ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్, పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, పాలి ఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, జంబులదిన్నె సొసైటీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులనాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హోటల్‌లో టీ తాగుతున్న వీరాంజనేయులు

నేడు వీరా ఎన్నికల ప్రచారం

పుట్లూరు: మండలంలో బుధవారం బాలాపురం, పి.చింతలపల్లి, గోపురాజుపల్లి, సి.వెంగన్నపల్లి, నారాయణపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బాలాపురంలో మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

గుంతకల్లులో మూడు నామినేషన్లు

గుంతకల్లు: గుంతకల్లు అసెంబ్లీ స్థానానికి ఆరో రోజు మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో శ్రీనివాసులురెడ్డి మంగళవారం తెలిపారు. బీఎస్పీ అభ్యర్థి అబ్దుల్ మాలిక్, స్వతంత్ర అభ్యర్థి ఖమర్ బేగం మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. అలాగే జై భీమ్ భారత్ పార్టీ తరపున పి.రహిమ నామినేషన్ వేశారన్నారు.

శింగనమల అసెంబ్లీకి ఐదు..

శింగనమల: శింగనమల అసెంబ్లీకి మంగళవారం ఐదుగురు నామినేషన్లు దాఖాలు చేసినట్లు ఎన్నికల రిటర్నరింగ్ అధికారి వెన్నెల శ్రీను తెలిపారు. టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ తరఫున కుటుంబసభ్యులు రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే యాట వెంకటన్న సుబ్బన్న (తెలుగు రాజాధికార సమితి) రెండో సెట్ నామినేషన్ వేశారు. యల్లనూరు మండలం శింగవరం గ్రామానికి చెందిన పరంబడి బాలనరసింహులు, గార్లదిన్నె మండలం ఎర్రగుంట్లకు చెందిన కొడమల ఓబిలేసు ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. అలాగే శింగనమల మండలం తరిమెలకు చెందిన కుందనం రామాంజనేయులు(బహుజన సమాజ్ పార్టీ)గా నామినేషన్ వేశారు.

తాడిపత్రిలో ఆరు..

తాడిపత్రి: నామినేషన్ల ఆరో రోజు రెండు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్‌ఓ రాంభూపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. జై భీం రావ్ భారత్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా యెట్టి వీర నాగరాజు, బీసీవై పార్టీ తరఫున డాక రాజు నామినేషన్ వేశారన్నారు.

ఓటర్లను అవమానిస్తున్న టీడీపీకి బుద్ధి చెప్పండి



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: ఓటర్లను అవమానపరుస్తూ పొగరుగా మాట్లాడుతున్న టీడీపీ పచ్చ ముఠాకు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోరారు. పట్టణంలోని టైలర్స్ కాలనీలో మంగళవారం ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. ఓటర్లకు డబ్బు పడేస్తే ఓటు వేస్తారరంటూ చులకన భావంతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులను ప్రజలు తిరగబడి పరిగెత్తించాలన్నారు. సంతలో గొడ్డును కొన్నట్టు డబ్బుతో ఓటర్లను టీడీపీ నాయకులు కొనుగోలు చేయాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బును ఎగజిమ్మి, దొడ్డి దారిన అధికారం వచ్చిన తరువాత అంతకు పదింతలు వారి నుంచి అక్రమంగా సంపాదిస్తామన్న ధీమాతో టీడీపీ నాయకులు ఉన్నారన్నారు. పెద్ద ఎత్తున ఓటర్లను డబ్బుతో కొనేందుకు టీడీపీకి చెందిన ఎన్‌ఆర్‌ఐలు రంగంలోకి దిగారన్నారు. 2014 నుంచి 2019 వరకూ అధికారంలో వున్న టీడీపీ ఆకాశమే హద్దుగా అక్రమాలకు తెరలేపి డబ్బును సంపాదించిందన్నారు. వారి అక్రమాలకు విసిగిపోయిన ఓటర్లు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టారన్నారు. సిద్ధం సభలను మించి సీఎం జగన్ బస్సు యాత్రకు వస్తున్న జనసముద్రం చూసిన టీడీపీ నాయకులు సక్రమంగా ఓటు ద్వారా గెలవలేమనుకుని వక్రమార్గాలను అనుసరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హత్య చేయడానికి కుట్ర పన్నిన టీడీపీ నాయకుల అంచనాలు తలకిందులయ్యాయన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం

ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో సాధ్యమని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. పట్టణంలోని టైలర్స్ కాలనీలో ఎమ్మెల్యే ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. టీడీపీ నాయకులు అధికారం రకరకాల హామీలతో మిమ్మల్ని తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తారని, వారి హామీలను నమ్మకుండా వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, సీనియర్ నాయకులు కందిగోపుల మురళి, అకుల నాగిరెడ్డి, కంచం రామ్మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, జావేద్, మనోహర్‌రెడ్డి, బాబు, అయూబ్‌బాష, జాకీర్, రవితేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రి పట్టణంలోని జయనగర్‌కు చెందిన పది కుటుంబాలు మంగళవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. చాణక్యరెడ్డి, అకుల రమేష్, ఇందుకూరు, కార్తీక్, క్రాంతి కుమార్ తోపాటు ఐదు కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి అభివృద్ధికి పెద్ద పీట వేయడంతో పార్టీలో చేరామని వారు తెలిపారు.

జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం



ప్రచారం చేస్తున్న సీబీ మంజునాథ్‌రెడ్డి

పామిడి: జనరంజక పాలన అందించిన జగన్‌ను మరోసారి సీఎం చేసుకోవాడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ కబడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీబీ మంజునాథ్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక 15,16,17 వార్డుల్లో ఇన్‌చార్జ్‌లు రుక్మాన్, ఆదాం, రవూఫ్ సారథ్యంలో వారు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ప్యాకేజీ దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, వారికి జతకలసిన బీజేపీ నాయకులను తరిమికొట్టాలన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలంటూ వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలనాయకులు, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్, సీనియర్ నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, బెల్లా రమణారెడ్డి, ఫర్యాద్, బాబా, సక్కా ఓబులేసు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయండి



పామిడిలో పార్టీలో చేరిన ముస్లింలతో ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

- ఎమ్మెల్యే వైవీఆర్



గుంతకల్లులో ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మైనార్టీలు

పామిడి: వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని జీ కొట్టాల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈసందర్భంగా ఆయనకు ఆ గ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది.గ్రామస్తులతో ఎమ్మెల్యే సమావేశమై ముఖాముఖీగా మాట్లాడారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తేవాలన్నారు. సీఎంగా జగన్‌ను, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తెస్తే గ్రామాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో టీడీపీ నుంచి 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి.

జగన్‌ను మరోసారి సీఎం చేయండి

రాష్ట్ర సంక్షేమమే పరమావధిగా పనిచేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కోరారు. మంగళవారం రాత్రి స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో టీడీపీ నుంచి భారీగా ముస్లిం కుటుంబాల పార్టీలో చేరిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తేవాలన్నారు. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు వస్తున్న జనాదరణ చూసి చంద్రబాబు, పవన్‌కు వెన్నులో వణుకు పుడుతోందన్నారు. ప్రశాంతంగా ఉన్న గుంతకల్లు నియోజకవర్గంలో పేకాట క్లబ్‌ల ఏర్పాటు, వసూళ్ల దందాకు పాల్పడే గుంతకల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌ను చిత్తుగా ఓడించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, హరినాథ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు బీ ఆసిఫ్, మాజీ కౌన్సిలర్ బీ రుక్మాన్, ఫర్యాద్, గౌస్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

350 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

మాజీ ఎంపీటీసీ బీకే రహీమ్ ఆధ్వర్యంలో 350 ముస్లిం కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే పామిడిలో బైపాస్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బైపాస్‌కు సంబంధించి మరో 20 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి.

వైఎస్సార్‌సీపీలోకి 50 మంది చేరిక

గుంతకల్లుటౌన్: పట్టణంలోని మోదినాబాద్‌కు చెందిన ముస్లిం మైనార్టీలు, బీఫ్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు 50 మంది వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు నసీబ్‌యూసుఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ముజీబ్ ఖురేషీ, ఇంతూ ఖురేషీ, మతీన్ ఖురేషీ, వలి ఖురేషీ, షఫీవుల్లా ఖురేషీ తదితరులకు ఎమ్మెల్యే కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ నేతలు తిమ్మారెడ్డి, జమీల్, నూర్‌నిజామి, సంచులబాషా పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలిరండి



కేతిరెడ్డి పెద్దారెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే



వీరాంజనేయులు, శింగనమల అభ్యర్థి



వై.వెంకటరామిరెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే

తాడిపత్రి: వైఎస్సార్‌సీపీ తాడిపత్రి నియోజవకర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9 గంటలకు పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సర్కిల్ నుంచి నామినేషన్ మహోత్సవ ర్యాలీ ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు.

శింగనమల: శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం 11 గంటలకు నామినేషన్ వేస్తున్నానని, కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని టిప్పర్ డ్రైవరు వీరాంజనేయులు కోరారు. కార్యక్రమం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుందని, శివపురం పెద్దమ్మ గుడి వద్దకు చేరుకోవాలని కోరారు. చంద్రబాబు నన్ను టిప్పర్ డ్రైవర్ అని అవహేళన చేసి మాట్లాడారన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది తనకు మద్దతు తెలిపారన్నారు.

గుంతకల్లుటౌన్: వైఎస్సార్‌సీపీ గుంతకల్లు అసెంబ్లీ అభ్యర్థిగా ఈ నెల 25వ తేదీన తాను నామినేషన్ వేయనున్నట్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక మస్తానయ్య స్వామి దర్గాలో ప్రార్థనల అనంతరం బీరప్ప గుడి నుంచి ఆర్‌డీఓ కార్యాలయం వరకు జరిగే నామినేషన్ మహోత్సవ ర్యాలీకి గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు వేల సంఖ్యలో తరలివచ్చి ఆశీర్వదించాలని వైవీఆర్ కోరారు.

విద్యార్థినికి అభినందన

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన నస్రీన్ ఫాతిమా పదో తరగతిలో 536 మార్కులు సాధించి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల టాపర్‌గా నిలిచారు. బాలిక తండ్రి షేక్ మహబూబ్ వలి బేల్దారిగా, తల్లి దిల్షాద్ నైటీలు కుడుతూ జీవనం సాగిస్తున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు రాజ్‌కుమార్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్లు అర విండ్ బాబు, వరదరాజులు, సీనియర్ నాయకులు అబ్దుల్, సునీల్, డాడీ, అంగడి వలి, తాజ్, పవన్, కిరణ్, కోట వెంకటేష్, గద్దల మస్తాన్, గద్దల నాగేంద్ర, టీ స్టాల్ వెంకీ, చిన్నా తదితరులు మంగళవారం విద్యార్థిని ఇంటికి వెళ్లి నస్రీన్ ఫాతిమాను శాలువాతో సత్కరించి, అభినందించారు.

వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం

గుత్తి: గుత్తిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మాజీ ఎంపీపీ కోనా మురళీధర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు కోనా నిషాంత్ రెడ్డి, వెల్డింగ్ రవూఫ్, కౌన్సిలర్లు వరదరాజులు, శివ, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విరుపాక్షేశ్వరస్వామి రథోత్సవం

గుంతకల్లు రూరల్: మండలంలోని దోనిముక్కల గ్రామంలో మంగళవారం విరుపాక్షేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయాన్నే స్వామికి రుద్రాభిషేకం చేపట్టారు. అనంతరం పంపమ్మ, విరుపాక్షేశ్వర స్వామి కల్యాణం, సీతారాముల కల్యాణం కనుల పండుగగా నిర్వహించారు. సాయంత్రం స్వామి ఉత్సవ మూర్తులను రథంలో కొలువుదీర్చి రథోత్సవం చేపట్టారు. గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా కదిరప్ప స్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: మండలంలోని నాగసముద్రం గ్రామంలో మంగళవారం కదిరప్పస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి హాజరై స్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు వేకువ జామున ఆలయంలో లక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మండలంలోని బసినేపల్లికి చెందిన రామాంజనమ్మ అనే మహిళ మంగళవారం విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసుల వివరాల మేరకు.. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ ఆరోగ్యం కుదుట పడలేదు. మనస్తాపం చెందిన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషద్రావకం తాగింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను కుటుంబసభ్యులు వెంటనే గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థిని పూజిత రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిందని ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, పీడీ గోపాల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ నెల 19 నుంచి 22 వరకూ నూజివీడులో జరిగిన అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీల్లో పూజిత తృతీయ స్థానం సాధించిందన్నారు. విద్యార్థినిని హెచ్‌ఎం, పీడీ, ఉపాధ్యాయులు అభినందించారు.

వీర హనుమాన్ విజయయాత్ర

గుంతకల్లుటౌన్: వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో వీర హనుమాన్ విజయయాత్ర (బైక్‌ర్యాలీ) ఘనంగా నిర్వహించారు. స్థానిక బీరప్పగుడి సర్కిల్‌లో వ్యాపారవేత్త సత్రసాల రామ్మోహన్ గుప్త కాషాయజెండాను ఊపి ప్రారంభించిన ర్యాలీ కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం వరకూ కొనసాగింది. కార్యక్రమంలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామ్మూర్తి, సి.రవి, స్థానిక నాయకులు బండిమురళీ, గద్వాల్‌ప్రతాప్, మహేష్, విజయలక్ష్మి, బిందు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు

శింగనమల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శింగనమల అసెంబ్లీ స్థానానికి నామినేషన్లు జరుగుతున్నాయని , తహసీల్దార్ కార్యాలయం వద్ద బందోబస్తు నిమిత్తం వాహనాలు రాకుండా, మరో దారి గుండా వాహనాలను శింగనమలలోకి పంపుతున్నామని ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ చంద్రశేఖర్ కోరారు. మంగళవారం శింగనమల ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ ఆంక్షలు ఉంటాయన్నారు. అలాగే 25వ తేదీ కూడా ఆంక్షలుంటాయన్నారు.

నీటి ప్రాజెక్టులపై విధానాలు ప్రకటించాలి

గుంతకల్లుటౌన్: రాయలసీమ నీటి ప్రాజెక్టులపై రాజకీయ పార్టీల అధినేతలు తమ విధానాలను ప్రకటించాలని సీమ జలసాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జా దశరథ రామిరెడ్డి, ఆర్.రామ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం హంద్రీనీవా కెనాల్ రాగులపాడు పంప్‌హౌస్ వద్ద పరిశీలించిన సమితి నాయకులు స్థానిక సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. హంద్రీనీవా ద్వారా సీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో గల 6,02,500 ఎకరాలకు ఎకరాలకు నీటిని అందించేలా రీ డిజైన్ చేయాలన్నారు. హంద్రీనీవా, హెచ్చెల్సీ, పీఏబీఆర్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఓపీడీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, డివిజన్ కార్యదర్శి జి.చిన్నా తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగి సస్పెన్షన్

అనంతపురం అర్బన్: ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై చర్యల్లో భాగంగా కాంట్రాక్ట్ ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన వారిలో తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి పప్పూరు హేమంత్‌రెడ్డి ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

బుక్కరాయసముద్రం: మండలంలోని పసులూరు గ్రామంలో గడ్డివాము దగ్ధమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. బాధితుల వివరాల మేరకు.. రైతు పెద్దన్నకు చెందిన గడ్డివాముకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గడ్డివాము పూర్తిగా అగ్నికి ఆహుతవడంతో రూ.50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.